క్లుప్తంగా

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెం సచివాలయం పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి ప్రసాద్‌బాబు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉండి అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పామూరు: మండల సర్వసభ్య సమావేశం నేడు శనివారం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు హాజరు కావాలన్నారు.

రామాయపట్నం విద్యార్థికి పతకం



విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

ఉలవపాడు: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన రియాజ్ బాషా మెడల్ సాధించాడు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జూనియర్ అథ్లెటిక్స్ అండర్- 18 పోల్ వాల్ట్‌లో మూడో స్థానం కైవసం చేసుకున్నాడు. శుక్రవారం హెచ్ఎం యస్. కోటేశ్వరరావు.. రియాజ్ బాషాను, పీడీ జీవన్‌ను అభినందించారు.

విద్యార్థులకు నగదు బహుమతి

లింగసముద్రం: స్థానిక కేఆర్‌జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన ఇద్దరికి రూ.5 వేల చొప్పున శుక్రవారం అందించారు. రజనీకుమారి తన భర్త జ్ఞాపకార్థం సమకూర్చారు. రిటైర్డ్ లెక్చరర్ కొట్టే చెన్నయ్య, ఎంఈఓ శివకుమార్, హెచ్ఎం యు.మాధవరావు, మాజీ సర్పంచ్ యు.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆలకూరపాడు మాజీ సర్పంచ్ మృతి



ఉప్పలపాటి వెంకటేశ్వర్లు

టంగుటూరు: మండలంలోని ఆలకూరపాడు గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పలపాటి వెంకటేశ్వర్లు(47) అనారోగ్యంతో శుక్రవారం ఆయన నివాసంలో మృతి చెందారు. పలువురు నాయకులు, గ్రామస్తులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఇసుక రీచ్‌లు తనిఖీ



రీచ్ వద్ద అధికారుల బృందం

జరుగుమల్లి: మండలంలోని పైడిపాడు, చతుకుపాడు గ్రామాల్లోని ఇసుక రీచ్‌లను పలు శాఖల అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా రీచ్‌లను పరిశీలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్ సూపరింటెండెంట్ ఎం.సుధీర్‌బాబు, జేడీ టీమ్ సీఐ.వంశీధర్, మైనింగ్ అధికారులు మురళీకృష్ణ, మాధవి, సెబ్ ఎస్సై దయాకర్, శ్రీనివాసులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

హనుమంతునిపాడు: మండల కేంద్రంలో మోటార్ బైకుపై నుంచి పడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉస్తేల రామారావు కుమారుడు ఉస్తేల కోటేశ్వరరావు బైక్‌పై గ్రామం నుంచి హనుమంతునిపాడు వస్తున్నాడు. మండల కేంద్రంలోని కంభం కనిగిరి రోడ్డులో బైకు అదుపు తప్పి కింద పడింది. ప్రమాదంలో క్షత గాత్రుడికి తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



రోడ్డు ప్రమాదంలో గాయ పడిన కోటేశ్వరరావు

ఇంటి ముందుకే ప్రభుత్వ వైద్యం

కందుకూరు రూరల్: పేదల ప్రజల ముంగిటకే నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. కొండముడుసుపాలెం పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఆరోగ్యశ్రీ ద్వారా 1200 వ్యాధులకు మాత్రమే వైద్యం అందించే వారు ప్రస్తుతం మూడువేలకు పైగా వ్యాధులకు వైద్యం అందుతోందన్నారు. ఎంపీపీ ఇంటూరి సుశీల, జెడ్పీటీసీ తొట్టెంపూడి అనసూర్య, జెడ్పీటీసీ తొట్టెపూడి అనసూర్య, ఎంపీడీఓ పి.విజయశేఖర్, మాచవరం పీహెచ్‌సీ వైద్యాధికారి కేపీ స్వాతి, ఎంఈఓ కె.సుబ్బారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభావతి పాల్గొన్నారు.

ఉలవపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలని కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక అన్నారు. శుక్రవారం రామాయపట్నంలో శిబిరాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ చెంచమ్మ, ఎంఈఓ రమణయ్య, సర్పంచ్ గోవిందు, వైద్యాధికారి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పీసీపల్లి: ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి నేరేడుపల్లిలో పర్యటించారు. డాక్టర్ రాజ్యలక్ష్మి, ఎంపీపీ అత్యాల జఘన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఓకేరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, కోటిరెడ్డి, రవి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

పామూరు: జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి లక్ష్మీనరసాపురంలో ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ హరిబాబు, డాక్టర్ ఎ.రవళి ప్రియాంక, రాఘవసాయి పరీక్షలు చేశారు. సిద్ధమూర్తి నారాయణరెడ్డి, సీడీపీవో పి.సరోజిని, సర్పంచ్ మన్నేపల్లి విజయశేఖర్, పీఎస్.మనోజ్, హెచ్ఈవో పెరుగు శ్రీధర్, యస్.ఒలీవా, రాజమోహన్, సురేష్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఖాదర్‌బాషా, వేముల రాంబాబు, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, జక్కు సుబ్బారెడ్డి, మూల కోటిరెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ఆర్‌కే పల్లి సచివాలయం వద్ద శుక్రవారం తహసీల్దార్ షేక్.నాగూర్ మీరా, ఎంపీడీవో సీహెచ్.రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ నాయకులు అంబాల చినవెంకటరెడ్డి ప్రారంభించారు. సర్పంచ్‌లు అంబాల లక్ష్మీదేవి, చీర్లదిన్నె రాధ, ఈవోఆర్డీ కె.సుందరరామయ్య, అంబాల చినవెంకటరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, దుగ్గిరెడ్డి శ్రీనివాసులు, పీఎస్.సురేష్, చీర్లదిన్నె లక్ష్మీనారాయణ, కాకు నాగేశ్వరరావు, ఆశం చినబాలిరెడ్డి, రాఘవులు, సీహెచ్‌వో శ్రీనివాసులురెడ్డి, వెంగయ్య, మురళి పాల్గొన్నారు.



కొండముడుసుపాలెంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

హనుమంతునిపాడు: వేములపాడులో.. మహమ్మదాపురం సర్పంచ్ పల్లపోలు రత్నాలు, ఎంపీడీఓ కె.లలిత ప్రారంభించారు. తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఎంపీడీఓ కె.లలిత, వీఓఆర్డీ షేక్ షెరీఫ్, వైస్ ఎంపీపీ కొదమల బెంజి, సాంబిరెడ్డి, ఏఓ క్రిష్టారావు, చెక్కా రాము, కార, డాక్టర్లు హనుమాన్ సంధీప్ దార్ల, హోనియా ద్యూతీ, భరత్, పి.శ్రీనివాసులరెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు..

వెలిగండ్ల: ఎంపీడీఓ టి. సుకుమార్ పి. నాగులవరం హైస్కూల్‌లో మందులు పంపిణీ చేశారు. కాకర్ల వెంకటేశ్వర్లు, పి. నాగేశ్వరరావు, గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, వై. నాగూర్‌యాదవ్, టి. దేవసహాయం, మేడం ఆదిరెడ్డి, యెలికె నారాయణ, దమ్ము చెన్న కేశవులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: పోలినేనిపాలెం ఎంపీటీసీ రవీంద్ర, ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి, వైద్యాధికారులు శ్రీనివాసరావు, మణిదీపిక మాట్లాడారు. తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీపీ మౌనిక, ఎంఈఓ మల్లికార్జున్ రావు, సీడీపీఓ శర్మిస్టా, అధికారులు పాల్గొన్నారు.

గుడ్లూరు: చినలాటరఫిలో వైద్యాధికారి మారుతీరావు పర్యవేక్షించారు. ఎంపీపీ పులి రమేష్, ఎంపీడీఓ రాజశేఖరరావు, డాక్టర్లు ప్రసాద్, శ్రీనివాసరావు, మారుతీరావు, రాహుల్ క్రిష్ణ, వీఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ శివపార్వతి పాల్గొన్నారు.



జరుగుమల్లిలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు

జరుగుమల్లి: ప్రజారోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం వావిలేటిపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజలతో ఓట్లు వేయించుకుందే కానీ వారి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. జగనన్న పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందివ్వడంతో పాటు వైద్య సేవలు క్షేత్ర స్థాయిలో అందుబాటులోకి తెచ్చారని వివరించారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాకా పిచ్చిరెడ్డి, ప్రత్యేకాధికారి డా.సుధీర్ కుమార్, ఎంపీడీఓ కె.జలజాక్షి, డాక్టర్లు సి.వెంకటేశ్వర నాయక్, పి.సుధీర్, సీహెచ్.సరస్వతి, డి.నాగరాజు, పి.వెంకటేశ్వరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, కన్వీనర్ బత్తిన మనోహర్, సర్పంచి పాలేటి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

సింగరాయకొండ: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఉపయోగకరమని సర్పంచ్ యన్నాబత్తిన సరోజ తనయుడు డాక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. మండలంలోని సోమరాజుపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 822 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని, జిల్లాలో రూరల్ గ్రామాల్లో ఇదే అత్యధికమని డాక్టర్ వంశీధర్ వివరించారు. డాక్టర్లు ధీరేందర్‌కుమార్, ఉజ్వల, స్పెషలిస్టు డాక్టర్లు సంపూర్ణమ్మ, వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ సయ్యద్ అక్బర్‌బాషా, సయ్యద్ మసూద్‌ఆలీ, గ్రామ సచివాలయ కన్వీనర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

కొండపి మండలం నేతివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. 379 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి అనూష తెలిపారు. 17 మందిని ఒంగోలు జీజీహెచ్‌కు సిఫార్సు చేసినట్లు చెప్పారు. తహసీల్దార్ పి.శింగారావు, ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి, డాక్టర్లు జి.రేష్మి, లీనా, స్పెషలిస్టులు డాక్టర్ ప్రసన్న, దివ్యశ్రీ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ఆరోగ్య సేవలు

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే ఆరోగ్య సేవలు అందుతున్నాయని ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. మండలంలోని ముప్పాళ్లలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కూనం సుబ్బులు, ఎంపీడీఓ కల్పన, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, పీహెచ్‌సీ డాక్టర్లు కీర్తి, కల్పన, కృష్ణచైతన్య, నాయకులు చేవూరి పద్మనాభరెడ్డి, కూనం బ్రహ్మారెడ్డి, గుండాల రామకోటిరెడ్డి, కోడూరి వెంకటరామిరెడ్డి, సిరిగిరి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామాయపట్నంలో సూచనలిస్తున్న సబ్‌కలెక్టర్ శోభిక



పి. నాగులవరం మందులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ సుకుమార్



చినలాటరఫీలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

కనిగిరి రూరల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని చీర్లదిన్నె సచివాలయ పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభించారు.



నేరేడుపల్లిలో సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ



లక్ష్మీనరసాపురంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు



ఆర్‌కే పల్లిలో స్టాల్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో, నాయకులు



వేములపాడులో కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్



వలేటివారిపాలెం: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రోహిణి



సోమరాజుపల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్



నేతివారిపాలెంలో మాట్లాడుతున్న డాక్టర్ అనూష



ముప్పాళ్లలో మందులు అందజేస్తున్న ఎంపీపీ మాధవరావు

హామీలన్నీ నెరవేర్చారు



అప్పలరెడ్డిపల్లిలో సంక్షేమ పథకాల బెక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

హనుమంతునిపాడు: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన పాలనలో చేసి చూపారని కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం వాలిచర్ల సచివాలయ పరిధిలో గురవారెడ్డిపల్లి, అప్పలరెడ్డిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షులు గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, అంజలి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి వివరించారు. జగనన్న సీఎం పదవి చేపట్టి నుంచి నాలుగు సంవత్సరాలు ఇచ్చిన ఎన్నికల హామీలు అన్ని నెరవేర్చారని విరించారు. ఎంపీపీ గాయం సావిత్రి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గాయం బలరామిరెడ్డి, సర్పంచ్ కత్తి మరియ బాబు, రుద్రపాటి శోభ, భవనం క్రిష్ణారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, పర్తి వెంకటేశ్వర్లు, గాండ్ల పర్తి అంజలి, గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, వేశపోగు గురుప్రసాదు, మద్ది తిరుపతయ్య, కాస్తల బేబి, షేక్ నాగూర్ వలి, కొమ్ము వెంకటస్వామి, కస్తాల బాలాజీ, రుద్రపాటి రాజు, మాజీ సర్పంచ్ ఆలా గంగయ్య పాల్గొన్నారు.

బొబ్బూరికి మాజీ ఎమ్మెల్యే కదిరి పరామర్శ

సీఎస్‌పురం (పామూరు): బొబ్బూరి శ్రీనివాసులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా శుక్రవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకుడు కదిరి బాబూరావు, స్థానికంగా ఉన్న బొబ్బూరి శ్రీనివాసులు నివాసానికి వెళ్లి పరామర్శించారు. కదిరి బాబూరావు విద్యాసంస్థల సెక్రటరీ, సీపీ కదిరి పార్థసారది, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, తోట వెంకటేశ్వర్లు, రమణయ్య, బి.మహేంద్ర, కదిరి నరసింహ, యస్.శ్రీనివాసరావు, బండ్ల తిరుపతయ్య పలువురు పాల్గొన్నారు. మండలంలోని శీలంవారిపల్లెలోని ఆయన నివాసంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మందులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



శ్రీనివాసులును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, నాయకులు

రాళ్లపాడు కాలువ పనులు ప్రారంభించాలి

లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పనులు వెంటనే ప్రారంభించి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కోరారు. నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 2న ప్రారంభమైన పాదయాత్ర శుక్రవారం మండలంలోని వెంగళాపురం వద్ద ప్రవేశించగా అంగన్‌వాడీ కార్యకర్తలు వారికి ఘనస్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడుకు నీటిని విడుదల చేసి తాగు, సాగు నీరు అందించాలన్నారు. కత్తి శ్రీనివాసులు, మస్తాన్‌బీ, రెహానా బేగం, పద్మ, షంషాద్, శేషయ్య, శ్రీరాములు, జి.వెంకటేశ్వర్లు, గౌస్, కుమార్ పాల్గొన్నారు.



లింగసముద్రంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఫ్లోరోసిస్ బాధితులకు అవగాహన

కనిగిరి రూరల్: పట్టణంలోని బొగ్గుల గొందికాలనీలోని (ఎన్‌పీపీసీఎఫ్) ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్ బాధితులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎన్‌పీపీసీఎఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకట ఫణీంద్ర, ఏఎన్ఎం షకీలా, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, హర్షియా నాగమణి పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యాలయానికి మైక్ అందజేత



కేజీబీవీకి మైక్ అందిస్తున్న దాత ప్రతినిధి నాయబ్ రసూల్

పామూరు: దాతలు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి సొంత నిధులతో మైక్ సమకూర్చి అందజేయడం అభినందనీయమని కస్తూర్బా విద్యాలయం ఎస్‌వో కటకం సజన అన్నారు. మండల కేంద్రమైన పామూరుకు చెందిన గాధం శెట్టి సత్యనారాయణ రూ.15 వేల విలువ చేసే మైక్‌ను శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఓ కటకం సజనకు స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ ద్వారా అందజేశారు. దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఏవో వాణి, మండ్లా శైలజ, జయలక్ష్మి పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో ఉపాధి హామీ పనులు

సింగరాయకొండ: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టేందుకు రూ.2 కోట్ల విలువైన పనులను గుర్తించినట్లు ఎంపీడీఓ షేక్ జమీవుల్లా తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం పనుల నిర్ధారణకు గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. కూలీలందరికీ పని కల్పించాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను కోరగా పంచాయతీ తీర్మానం చేయాలని సూచించారు. గడువుతీరినా మార్కెట్ సెస్ వసూలు చేస్తున్నారని వేలం నిర్వహించాలని విజ్ఞప్తి చేయగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులుకు ఎంపీడీఓ సూచించారు.

వైస్ ఎంపీపీ షేక్ షకీల, ఉప సర్పంచ్ షేక్ కరీమున్, సచివాలయ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ జమీవుల్లా

మితిమీరిన వేగం ప్రమాదకరం

టంగుటూరు: పాఠశాల బస్సులను అతివేగంతో నడపడం ప్రమాదకరమని ఎస్సై ఖాదర్‌బాషా పేర్కొన్నారు. మండలంలోని జమ్ములపాలెం వద్ద పాఠశాల బస్సులు అతివేగంతో వెళ్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పలు పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇతర ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. స్కూల్ బస్సులు ఎక్కడపడితే అక్కడ నిలుపరాదని డ్రైవర్లకు సూచించారు. విద్యార్థులను సురక్షితంగా ఇంటికి తరలించాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



జమ్ములపాలెం వద్ద పాఠశాల బస్సుల పత్రాలు పరిశీలిస్తున్న ఎస్సై ఖాదర్‌బాషా

మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు హేయం



పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం జెడ్పీటీసీ

పీసీపల్లి: ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజాపై టీడీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమని జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుపల్లిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆమె మాట్లాడారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేస్తున్న దేశంలో టీడీపీ నాయకులు మహిళల పట్ల చేస్తున్న వ్యాఖ్యలు, చర్యలు దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రానురాను ఉనికి కోల్పోతున్న టీడీపీని ఆదరించే స్థితిలో ప్రజలు లేరన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



గుడ్లూరు పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న ఖాదర్‌వలి

గుడ్లూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఖాదర్‌వలి శుక్రవారం తనిఖీ చేశారు. సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యాధికారిణి సబీహా సుల్తానా ఉన్నారు.